

పంటల బీమా పథకంపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో పంటలను సాగు చేస్తున్న ప్రతి రైతు పంటల బీమా పథకంలో చేరవలసిందిగా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సూచించారు.బుధవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో పంటల బీమా పథకం పై జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత పథకం ఉద్దేశ్యం గురించి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి సభ్యులకు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పునర్వ్యవస్థీకరించిన వాతావరణ ఆధారిత బీమా పథకాల్లో గుర్తించిన పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతు చేరే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తుఫానులు, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ సందర్భంగా పంటల బీమా పత్రం కరపత్రాన్ని కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఎల్ డి యం మణి శేఖర్,ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కరేడు భూ పోరాటానికి భారీ మద్దతు

కరేడు భూ పోరాటానికి రోజురోజుకూ ప్రజా మద్దతు పెరుగుతోంది. తాజాగా వైసిపి నాయకత్వం ఉద్యమంలో భాగస్వామ్యమైంది. ఆ పార్టీ ఎంఎల్‌సి, మాజీ ఎంఎల్‌ఎ తుమాటి మాధవరావు, బుర్రా మధుసూదన్ యాదవ్ కరేడు భూ సేకరణ ప్రాంతాల్లో బుధవారం పర్యటించారు. ఎంఎల్‌సి మాధవరావు ఉద్యమానికి మద్దతుగా మీడియా సమావేశం నిర్వహించారు. కరేడు రైతులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన దీక్షలు ముగిశాయి. డాక్టర్లు, కవులు, కళాకారులు పోరాటానికి మద్దతు ప్రకటించారు.


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంఎల్‌సి పర్వతరెడ్డి, మాజీ ఎంఎల్‌ఎ బుర్రా

ఇండోసోల్ భూసేకరణ ఆపండి

కరేడులో వైసిపి బృందం పర్యటన

ప్రజాశక్తి-ఉలవపాడు

కరేడులో ఇండోసోలార్ కంపెనీ కోసం బలవంతపు భూసేకరణ ఆపాలని కోరుతూ బుధవారం ఎంఎల్‌సి పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డి, కందుకూరు మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్, తదితరులు పలు గిరిజనుల కాలనీలను పర్యటించారు. ఈ సందర్భంగా పలువురుతో ముఖాముఖిగా మాట్లాడారు .రామకృష్ణాపురం సంఘంలో ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే కొన్నితరాలుగా చస్తూ బతుకుతున్నాం అని పొన్నం రామలక్ష్మమ్మ ఆవేదన. చేశారు. "పెళ్లిచూపులకు పోతే పిల్లోడు పిల్లను మీకు ఇష్టం ఉందా అని అడుగుతారు, కనీసం మీరు భూములు ఇల్లు ఇస్తారా లేదని మాట మాత్రం కూడా అడగకుండా ఈ గవర్నమెంటోళ్ళు మమ్మల్ని భూములు, ఇళ్లు, ఊరు నుంచి వెళ్లగొట్టాలని దుర్మార్గంగా ప్రవర్తించారు. ఎట్టి పరిస్థితుల్లో ఒక సెంటు కూడా ఇవ్వమంటే ఇవ్వం" అంటూ వైసిపి నేతల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమన్నా బ్రిటిష్ పరిపాలన కాదు మనం పారిపోవాల్సిన అవసరం లేదు నిలబడదామని బుర్రా భరోసా ఇచ్చారు. కరేడు లోని బన్నేరు గుంట ఉపాధి హామీ కూలీలను కలిసి భూసేకరణ వ్యతిరేక పోరాటానికి మద్దతు తెలిపారు. ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో కూలీలు మా ట్లాడుతూ బలవంతంగా ఇక్కడ భూములు తీసుకోవడం వలన ఉపాధి కోల్పోతామని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. మా పొలాలు ఇవ్వబోమని ఖరాఖండిగా చెప్పారు.

కరేడు రైతుల పక్షాన నిలబడతాం..

కరేడు గ్రామ ప్రజల్లో నెలకొన్న కల్లోలాన్ని తొలగించి అందరూ రైతుల పక్షాన నిలబడాలని వైసిపి నేతలు పిలుపు నిచ్చారు. బుధవారం ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంఎల్ఎ బుర్రా మధుసూధన్‌యాదవ్ పర్యటించిన సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .కరేడులోని బన్నేరుగుంట ఉపాధిహామీ కూలీలను కలిసి భూసేకరణకు వ్యతిరేక పోరాటానికి వైసిపి మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ భూములు తీసుకోవడం వలన ఉపాధి కోల్పోతా మని ఆవేదన వ్యక్తం చేశారు. మా పొలం మా చెరువు ఇవ్వమంటూ ఖరాఖండిగా చెప్పారని కరేడు బస్టాండ్ సెంటర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అవసరాలకు మించి అధికంగా భూములు సేకరిస్తున్నారని ఇది వారి భూదోపిడీకి, రియల్ ఎస్టేట్ దాహానికి నిదర్శనం అని అన్నారు. రాజధాని అమరావతి ప్రాంతంలో ఇప్పటికే సేకరించిన భూముల్లో నిర్మాణాలు చేయకుండా రైతులను ఇబ్బందులు పాలు చేసి అదనంగా కొన్ని వేల ఎకరాలను సేకరించడానికి ప్రయత్నించడం తెలుగుదేశం పార్టీ నాయకుల దోపిడీకి నిలువటద్దం అని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఇండోసోల్ ప్రాజెక్టుకు చేవూరు ప్రాంతంలో భూములు కేటాయిస్తే కరేడు ప్రజల మధ్య కల్లోలం లేపాలని ఉద్దేశంతో రెండు పంటలు పండే సారవంతమైన భూములను రియల్ ఎస్టేట్ దాహానికి బలి చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వస్తుందని కరేడు రైతులు భూములు నిలబెట్టుకోగలిగితే సారవం తమైన భూములను పరిశ్రమలకు ఇవ్వకుండా చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కరేడు గ్రామ అధ్యక్షులు సీతారెడ్డి, జెడ్‌పిటిసి ప్రతినిధి శ్రీనివాసమూర్తి, వైసిపి నాయకులు, రైతులు, మత్స్యకారులు, వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

కరేడులో పచ్చటి పొలాలను కాపాడండి

కాంగ్రెస్ రెండో రోజు నిరసన దీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కరేడు భూసేకరణకు వ్యతిరేకంగా, రైతులకు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు రెండోరోజు విఆర్‌సి సెంటర్లో నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కె.సంజయ్ కుమార్ మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు షర్మిల పిలుపుమేరకు నెల్లూరు పట్టణంలోని విఆర్‌సి సెంటర్లో కరేడు రైతాంగ ఆక్రమ భూసేకరణకు వ్యతిరేకంగా, జారీ చేసిన 43 జీఓను వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టమన్నారు. కూటమి ప్రభుత్వంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి పేద ప్రజల పక్షాన నిలబడి ఉందా లేక కార్పొరేట్ కంపెనీల పక్షాన నిలబడి ఉందో స్పష్టంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. దీక్ష అనంతరం రాష్ట్రపతికి పోస్ట్ కార్డుల ద్వారా కరేడు రైతుల ఆకాంక్షను గుర్తించమని పోస్ట్ బాక్స్ లో లెటర్లు వేశారు .కార్యక్రమంలో జిల్లా ఓబీసీ అధ్యక్షుడు సిరివెళ్ల నరేష్, రూరల్ నాయకులు మల్లికార్జున రెడ్డి, జనరల్ సెక్రటరీ అడ్వకేట్ సుధీర్, సిటీ ఉపాధ్యక్షుడు ఇర్ఫాన్ , అడ్వకేట్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనీఫ్, ధనుంజయ్, సేవాదళ్ సుజాత, షేక్ ఖాదర్ బాషా పాల్గొన్నారు.

దీక్షలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కరేడు భూముల జోలికెళ్లొద్దు :తూమాటి

ప్రజాశక్తి-కందుకూరు : కరేడు భూ సేకరణ ప్రభుత్వం విరమించుకోకపోతే ఢిల్లీ నుంచి గల్లీ దాకా పోరాటానికి తాను సిద్ధంగా ఉన్నానని ఎంఎల్‌సి తూమాటి మాధవరావు చెప్పారు. బుధవారం ఆయన ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. మంచి వాతావరణంతో పచ్చని పొలాల్లో కళకళ లాడుతూఉన్న కరేడుని కబళించడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఇండోసోల్ ప్రాజెక్టుకు గత ప్రభుత్వ హయాంలోనే దాదాపు 5 ఎకరాలు భూమిని చేవూరు ,రావూరు మధ్య కేటాయించినట్లు తెలిపారు. . ఆనాడు కంపెనీ 417 కోట్ల రూపాయలు ఇవ్వగా ఆ డబ్బులు రైతులకు చెల్లించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కంపెనీకి భూములు ఇవ్వడానికి కొందరు అంగీకరించకపోగా అప్పట్లో కోర్టుకు వెళ్లారన్నారు. గత ప్రభుత్వం జీవో ఇచ్చి భూసేకరణ చేసిన భూమిని ఇండోసోల్ కంపెనీకి ప్రభుత్వం ఇప్పటివరకు పూర్తిగా అప్పగిం చలేదన్నారు. కంపెనీ డబ్బులతో భూసేకరణ జరిపిన దానిని ఇప్పుడు బిపిసిఎల్ కి ఇవ్వడం వెనక కుట్ర దాగి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కరేడు భూముల జోలికి వెళ్లకుండా ఉండాలని అలా వెళితే తాను శాసనమండలలో నిలదీయడంతో పాటు ఢిల్లీ వరకు ఈ సమస్యను తీసుకపోయి న్యాయం జరిగేందుకు కషి చేస్తానని తెలిపారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌సి తూమాటి

మీ పోరాటానికి తోడుగా ఉంటాం..

కరేడు రైతులకు డాక్టర్లు, కవులు, కళాకారులు మద్దతు - దళిత వాడల్లో పర్యటన

ప్రజాశక్తి-ఉలవపాడు :కరేడు పోరాటానికి ప్రజా సంఘాలు, డాక్టర్లు, కవులు, కళాకారులు, మత్స్యకార సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ బృందాలు కరేడు పంచాయతీ పరిధిలోని పలు కాలనీల్లో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పల్లె,పట్టపు, గిరిజన కాలనీలలో వారు పర్యటించారు. ప్రజా రోగ్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, పిపిసి సీనియర్ వైద్యులు డాక్టర్ ఎంవి రమణయ్య మాట్లాడుతూ కరేడు గ్రామంలో రైతులు, వ్యవసాయ కూలీలు, మత్స్యకారులు, దళిత, గిరిజనులు, గ్రామ ప్రజలు చేస్తున్న ప్రజా ఉద్యమం చారిత్రాత్మకమని, స్ఫూర్తిదాయకమని దానిని సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. పచ్చని పంట పొలాలను, నర్సరీలను, వేరుశనగను, చామదుంపలను, ఆకుకూర పంటలను పరిశీలించారు. కరేడు గ్రామం ఎంతో వైవిద్య భరితంగా ఉందని, ఇలాంటి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా భూ సేకరణ చేయడం దారుణమని అన్నారు. నెల్లూరు,ప్రకాశం జిల్లాలో అనేక బీడు భూములుంటే అక్కడ పెట్టాల్సిన సోలార్ ప్లాంట్ ను ఏకపక్షంగా, నియంతృత్వంగా, హడావుడిగా కరేడులో నెలకొల్పాలని భూసేకరణకు జీఓ ఇవ్వడం, దళిత గిరిజన కాలనీలను ఖాళీ చేయించాలనుకోవడం, రైతులకు హడావుడిగా నోటీసులు ఇవ్వడం వంటి ప్రభుత్వ చర్యలు కరేడు ప్రజలను ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయన్నారు. అందుకే జాతీయ రహదారి దిగ్బంధనం చేసి ఉద్యమించారన్నారు. ప్రస్తుతం ఈ ఉద్యమాన్ని నీరుగార్చడం కోసం, ప్రజల మధ్య చీలిక తేవడం కోసం పాలకవర్గాలు, దళారులు ప్రయత్నిస్తున్నారని దాంట్లో ప్రజలు ఎవరు తలదూర్చ రాదని కోరారు. మీరు చేస్తున్న ఉద్యమానికి కవులు ,కళాకారులుగా, డాక్టర్లుగా మద్దతు మీకు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించారు. మీ ఉద్యమాన్ని డాక్యుమెంటరీగా చేసి ప్రజలలో ప్రచారం చేసి మీకు మద్దతుగా నిలుస్తామని తెలిపారు. ఈ పర్యటనలో సిఐటియు నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్ కుమార్, ప్రజాకవి గోపీనాథ్, ప్రజా కళాకారులు రవికుమార్, మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సిహెచ్ రమణీ, తదితరులు పర్యటనలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కరేడులోని రామాలయం వద్ద గ్రామస్తులతో మాట్లాడుతున్న నాయకులు

టిడిపి వర్గీయులపై వైసిపి దాడి

9 మందికి గాయాలు - 307 కేసు నమోదు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సర్వేపల్లి నియోజకవర్గం పిడాతపోలూరు, వడ్డిపాళెం గ్రామాల్లో టిడిపి వర్గీయులపై వైసిపి నాయకులు దాడి చేశారు. రెండు గ్రూపుల మధ్య వివాదం జరిగింది. ఒకే గ్రామానికి, ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు ఇప్పటికే రెండు సార్లు వివాదం జరిగింది. బుధవారం ఉదయం 8.30 గంటలకు నరసింహం ఉద్యోగానికి వెళుతుండగా అక్కడే వీధిలో కూర్చొని ఉన్న రవి, నారయణమ్మ, పోలయ్య, మనోజ్ తోపాటు మరో 20 మంది నరసింహంపై దాడి చేశారు. ముకుమ్మడిగా ఇళ్లపై డాడి చేశారు. ఇంట్లో అద్దాలు, తలుపులు, వస్తువులు, ఆటోలు, స్కూటర్లు ధ్వంసం చేశారు. ఈ దాడితో తొమ్మిది మందికి గాయాలయ్యాయి. తలలు పగిలాయి, చేతులు విరిగాయి. విషయం తెలిసిన వెంటనే కృష్ణపట్నం సిఐ సంఘటన స్థలం చేరుకున్నారు. అంబులెన్స్‌లో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 307 కేసు నమోదు చేశారు. ఈ సంఘటనతో ఒక్కసారిగా వడ్డిపాళెంలో ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. గత కొంత కాలంలో గ్రామంలో వివాదం కొనసాగుతున్నాయి. ఇది రెండోసారి జరిగిన సంఘటనగా తెలిసింది.

వస్తువులను ధ్వంసం చేసిన దృశ్యం

కాకాణికి మళ్లీ పిటి వారెంట్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కేసులు వదలడం లేదు. బుధవారం మళ్లీ పిటి వారెంట్ వేశారు. ఇప్పటికే అనేక కేసుల్లో ఆయన రిమాండ్‌లో ఉన్నారు. తాజాగా వెంకటాచలం మండలంలో రూ. 60 కోట్లు విలువ చేసే 14 ఎకరాల స్థలాన్ని ఆక్రమించి, కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేశారని, ఆయనపై కేసు నమోదయ్యింది. సిట్ అధికారులు ఇటీవల విచారణ పూర్తి చేశారు. ఈ విషయంలో మరింత లోతుగా విచారణ జరపడానికి జిల్లా కోర్టులో వెంకటాచలం పోలీసులు పిటి వారెంట్ వేశారు. నేడో, రేపో కోర్టు అనుమతిలో విచారణ జరపనున్నారు.

ఇంటింటికి టిడిపి

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో గుడ్లూరు మండలం, రావూరు పంచాయతీలోని ఆవులవారిపాలెం గ్రామంలో ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు గొల్లపోలు హరిప్రసాద్, యూనిట్ ఇంఛార్జి పోలుగంగు హరికష్ణ, ఆవుల శ్రీనివాసులుపాల్గొన్నారు

పాఠశాలలో ఎంఇఒ తనిఖీ

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలంలోని చేమిడిదపాడు గ్రామంలోని ఎంపిపి స్కూల్లో బుధవారం ఎంఇఒ గోవర్ధన్ తనిఖీ చేశారు. షెడ్యూల్ ప్రకారం సిలబస్ ఎంతవరకు అయిందని. పిల్లలకు పాఠాలు ఏ విధంగా ఉపాధ్యాయులు బోధిస్తున్నారని అడిగి తెలుసుకున్నారుమధ్యాహ్నం భోజనం బియ్యం పరిశీలించి వాటి నిర్వహణకు తగు సూచనలు చేయడం జరిగింది.

పారిశుధ్య పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ :డ్రెయిన్ కాలువల్లో పూడికతీత పనులు చేపట్టేందుకు అడ్డంకిగా ఎలాంటి శాశ్వత నిర్మాణాలను చేపట్టొద్దని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 6వ డివిజన్ శెట్టిగుంట రోడ్డు పరిసర ప్రాంతాలలో కమిషనర్ బుధవారం పర్యటించారు. అనంతరం స్థానిక చేపల మార్కెట్ ప్రాంగణాన్ని కమిషనర్ తనిఖీ చేశారు.

కార్మికులకు ఉపకరణాలు పంపిణీ

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :విధుల నిర్వహణలో భూగర్భ డ్రెయినేజీ కార్మికులు రక్షణ ఉపకరణాలను తప్పనిసరిగా వినియోగించాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. "జాతీయ నమస్తే డే" ను పురస్కరించుకొని నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని భూగర్భ డ్రైనేజీ క్లీనింగ్ కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ కార్మికులకు , ఆయుష్మాన్ భవ ఆరోగ్య కార్డులను కమిషనర్ అందజేసి వారిని సన్మానించారు.

హామీల అమలులో విఫలం : బుర్రా

ప్రజాశక్తి - లింగసముద్రం : ఎన్నికల్లో సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విఫలమయ్యారని కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ విమర్శించారు. లింగసముద్రంలోని వైసిపి కార్యాలయంలో బుధవారం బాబు స్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్రా మాట్లాడారు. తొలుత మధుసూదన్ యాదవ్ కు మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కష్ణయ్య, మండల వైసిపి పార్టీ అధ్యక్షులు నోటి వెంకటేశ్వర రెడ్డి వైసిపి నాయకులు స్వాగతం పలికారు. కో ఆప్షన్ సభ్యులు షేక్ షఫీ, వైస్ ఎంపీపీ ఎడవల్లి లత, సర్పంచులు డబ్బుగొట్టు మల్లికార్జున,వంటేలా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలను నివారించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు డెకాయ్ ఆపరేషన్స్ (ఆకస్మిక తనిఖీలు) ఎక్కువగా నిర్వహించాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరు వారి ఛాంబర్‌లో గర్భస్త పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, సహాయక పునరుత్పత్తి సాంకేతికత చట్టం (పిసి పిఎన్‌డిటి) అమలుపై జిల్లా మల్టీ మెంబర్ అప్రోపరేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుజాత, డిఎస్‌పి రామారావు ఉన్నారు.

తీవ్ర సంక్షోభంలో వ్యవసాయం

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న విధానాల వల్ల వ్యవసాయం తీవ్రమైన సంక్షోభానికి గురైందని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు అన్నారు. నెల్లూరు నగరంలోని జెట్టి శేషారెడ్డి భవన్లో రెండ్రోజులపాటు నిర్వహించనున్న సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై. రాధాకృష్ణ అధ్యక్షతన బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు సెమినార్ ప్రారంభోత్సవానికి ముందు ఎపి కౌలు రైతు సంఘం జెండాను రైతు సంఘం సీనియర్ నాయకులు పొట్టేపాళెం చంద్రమౌళి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గుర్నాధం అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం సీనియర్ నాయకులు బాబురావు, రైతు సంఘం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తుళ్లూరు గోపాల్, మహిళా సంఘం కార్యకర్త విమల తదితరులు పాల్గొని ప్రసంగించారు. సెమినార్ ప్రారంభోత్సవానికి ముందుగా ఈ ఏడాది కాలంలో అప్పుల బాధలు తట్టుకోలేక, తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యకు పాల్పడిన పలువురు రైతన్నల మృతికి సంతాపతీర్మానం ప్రవేశపెట్టి, సభ్యులందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి , రైతు కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ లెక్కల ప్రకారం దేశంలో 64 శాతం మంది వ్యవసాయంపై ఆధార పడి జీవనం సాగిస్తున్నారనేది ఒక అంచనా అన్నారు. అటువంటి వ్యవసాయ రంగానికి ప్రభుత్వాలు ఇచ్చే ప్రాధాన్యత చూస్తే దారుణంగా ఉందన్నారు. కేవలం 4 అంటే 4 శాతం కూడా ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల వ్యవసాయం చేస్తున్న రైతాంగం, కౌలు రైతులు అత్యంత విలువైన తమ ప్రాణాలను సైతం బలవంతంగా తీసుకుంటున్నారంటే వ్యవసాయ రంగం ఎంతటి తీవ్రమైన సంక్షోభంలో ఉందో అర్థమౌతుందన్నారు. అమరావతిలో ఎంతో విలువైన భూములు ఏకరాకు ఏడాదికి 99 పైసల చొప్పున లీజుకు ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇటువంటి కార్పొరేట్ సంస్థలకు వందల, వేల ఎకరాల భూమిని కట్టేబెట్టేందుకు ముందుకు వస్తున్న ఈ ప్రభుత్వాలు భూమి లేని సాగుచేసేందుకు సిద్ధంగా ఉన్న రైతులకు భూ పంపిణీ చేసేందుకు నిర్ణయం తీసుకోలేదని ప్రశ్నించారు. కౌలు రైతు సంఘం సీనియర్ నాయకులు బి. బలరాం మాట్లాడుతూ సొంత రైతులకు కూడా వ్యవసాయం గిట్టుబాటు కాకుండా ఉంటే కౌలు రైతులే కష్టపడి వ్యవసాయం చేసి ప్రజలందరికి అన్నం పెడుతున్నారన్నారు. అలాంటి కౌలు రైతులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. గత ప్రభుత్వం కౌలు కార్డు కు యజమాని సంతకం నిబంధన పెట్టి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం కూడా అదే బాటలో ప్రయాణం చేస్తుందని ఎద్దేవా చేశారు. చట్టం మారుస్తామని వాగ్దానం చేసి విస్మరించిందన్నారు.

జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ట్రేడ్ లైసెన్సుల క్రమబద్ధీకరణ

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : వ్యాపార, వాణిజ్యాలకు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ ల రెన్యువల్ ప్రక్రియను ప్రణాళికబద్ధంగా చేపట్టాలని కమిషనర్ వై.ఓ నందన్ సచివాలయ వార్డు శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు.నెల్లూరు నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు. అన్ని డివిజన్లలో నాట్ ట్రేస్డ్, డబల్ ఎంట్రీ, పర్మినెంట్లీ క్లోజ్డ్ ట్రేడ్లను గుర్తించి శానిటేషన్ కార్యదర్శి డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించారు.సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, సూపరింటెండెంట్ సులోచన ఉన్నారు.

సురేష్‌రెడ్డి చేయూత

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి అదష్ట అదష్టవశాత్తు ప్రాణాలతో బయట పడ్డ నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న వైనమిది. వరకవిపూడి గిరిజన కాలానికి చెందిన ఆడిపూడి కావమ్మ, హనుమంతు దంపతుల పూరిల్లు రెండు రోజుల క్రితం అగ్ని ప్రమాదంలో దగ్ధం అయ్యింది. ప్రమాద సమాచారం అందుకొన్న టీడీపీ నాయకులు, సొసైటీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి హుటాహు టిన ఘటన స్థలికి చేరుకొని అగ్ని ప్రమాదం నుంచి బాధిత కుటుంబాన్ని ప్రాణాలతో కాపాడారు. బాధిత కుటుంబం సర్వస్వం కోల్పోయి కట్టుబట్టాలతో వీధిన పడింది. ఈ సమాచారాన్ని సురేష్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ద్వారా ఐటీడీఎ అధికారుల దష్టికి తీసుకెళ్లారు. ఐటీడీఎ అధికారులు బుధవారం అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని సందర్శించి నిత్యావసర సరుకులు అందజేశారు. దీనికి ముందు సురేష్ రెడ్డి బాధిత కుటుంబానికి నగదు రూపంలో ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

నెల్లూరు : 20 21 డివిజన్ పరిధిలోని "మినిబైపాస్", " వనం తోపుసెంటర్", "రాములవారి గుడి" ప్రాంతాలల్లో "స్పీడ్ బ్రేకర్లు" ఏర్పటు చేయాలని స్థానిక సిపిఎం శాఖ సభ్యులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. కొండాయపాలెం గేట్ మెయిన్ రోడ్ ప్రాంతంలో ఉన్న ఆర్అండ్ బి "డిఈ" కలిసి వినతిపత్రం అందజేశారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు పోతురాజు. శ్రీనివాసులు , కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎన్.రఘురామయ్య ,డివైఎఫ్ఐ రూరల్ కమిటీ సభ్యులు డి .శ్రీనివాసులు ,21వ డివిజన్ సిపిఎం పార్టీ కార్యదర్శి సిహెచ్.రత్నం ఉన్నారు.

'భ.ని.కా' మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :కార్మికుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం విస్మరించిందని సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా విమర్శించారు. భవన నిర్మా ణ కార్మిక సంఘం 9వ జిల్లా మహాసభలు కోవూరులోని సీతా పోల య్య భవనం లో ఈనెల 20వ తేదిన జరగనున్న విష యం తెలిసిందే. ఈ మహా సభలను విజ యవంతం చే యాలని కోరుతూ బు ధవారం తోటపల్లిగూడూరు మం డ లంలో కరపత్రాలు పంపిణీ కార్యక్ర మం జరిగింది. భ వన నిర్మాణ కార్మి క సంఘం మండల అధ్యక్ష, కార్యద ర్శులు అన్నం పుట్టయ్య, మారుబో యిన వెంకట శేష య్యల ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో రాజా పాల్గొన్నారు. నరుకూరు సెంటర్ ఆటో యూనియ న్ అధ్యక్ష, కార్యదర్శులు నాసిన ప రశు రామయ్య, ఆరణి గోపి, మేస్త్రి నాశిన చెన్నయ్య, మ ల్లికార్జున, నా శిన పవన్, లక్ష్మీయ్య, నాగరాజా భ వన నిర్మాణ కార్మికులు పెయింట్ మేస్త్రీలు తదితరులు పా ల్గొన్నారు.

జైలు నుంచి యావజ్జీవ ఖైదీ పరారీ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు సెంటర్ జైల్లో హత్య కేసులో యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న ఖైదీ పరారయ్యారు. జైలు అధికారుల నిర్లక్ష్యంతో వెళ్లిపోవడంతో జైలు అధికారులు హడావుడి పడిపోతున్నారు. ఈ కేసుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. సంగం మండలం, గాంధీ గిరిజన సంఘంకు చెందిన ఇండ్ల సురేష్‌కు 2015 మార్చిలో యావజ్జీవ శిక్ష పడింది. నెల్లూరు సెంటర్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు. మంచి ప్రవర్తన ఉండడంతో ఆయనను ఒపెన్ జైల్లో ఉంచుతున్నారు. మంగళవారం రాత్రి ఆయనను ఒపెన్ జైల్లోనే ఉన్నాడు. రాత్రి 7 గంటలకు ఆయన జైల్లో దుస్తులు ఉతుక్కుంటున్నట్లు కనిపించాడు. రాత్రి 7.30 గంటల తరువాత చూస్తే కనిపించకుండా పోయాడు. జైలు గోడ దూకి వెళ్లినట్లు అనుమానిస్తున్నారు. మంగళవారం రాత్రి నుంచి జైలు అధికారులు ఖైదీ కోసం గాలిస్తున్నారు. వెంకటాచలం పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టారు. బుధవారం రాత్రి వరకు ఆయన ఆచూకీ తెలియలేదు. యావజ్జీవ శిక్ష పడిన ఖైదీ పరారు కావడంతో జైలు అధికారుల హడావుడి పడిపోతున్నారు..

మధ్యవర్తిత్వంపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు :సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఉన్న కోర్టు పరిధిలలో మధ్యవర్తిత్వం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, ప్రకాశం జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు కందుకూరు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కందుకూరు కోర్టు ప్రాంగణం నుండి పోస్ట్ ఆఫీస్ వరకు మధ్యవర్తిత్వం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ మాట్లాడుతూ సివిల్ , క్రిమినల్ కేసులలో రాజీ పడదగిన వివాదాలపై కక్షిధారులు మధ్యవర్తిత్వం, లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోవచ్చునని తెలియపరిచారు.కార్యక్రమంలో కందుకూర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి శ్రీధర్ నాయుడు, న్యాయవాదులు పాల్గొన్నారు.

సిఎంకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కందుకూరు : అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు చేసుందుకు, అందులో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కు శాఖమూరు పార్కులో 6.8 ఎకరాలు స్థలాన్ని కేటాయించినందుకు కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్ కు ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం అమరావతిలో స్థలం కేటాయించి ఆపత్రాన్ని మంగళవారం పురపాలక శాఖ మంత్రి నారాయణ ఆర్యవైశ్య కార్పొరేషన్ డుండి రాకేష్ కు అందజేశారు.

బిఎల్‌ఒలకు శిక్షణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : అర్హులైన ఏ ఒక్క ఓటరుకు అన్యాయం జరగకుండా ఓటర్ల జాబితా సవరణలో న్యాయమైన, పారదర్శక విధానాలను అమలు చేయాలని తహశీల్దార్ పద్మావతి సూ చించారు. బుధవారం తోటపల్లిగూడూరు ఎంపిడిఒ కా ర్యాలయ సమావేశ మందిరంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదే శాల మేరకు ఓటర్ల జాబితాలో నూతన ఓట్ల చేర్పు లు, మార్పులు, సవరణల పై బూత్ లెవల్ అధికారుల కు ప్రత్యేక శిక్షణ జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ కీలక సూచనలు చేశారు. డిప్యూటీ తాసిల్దార్ శివ య్య, ఆర్ఐ ఎన్. యశ్వంత్, 50 మంది బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు

మాట్లాడుతున్న మంత్రి ఆనం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలో 6 కోర్సులతో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని ఇంజనీరింగ్ కళాశాలలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ మేరకు విక్రమ సింహపురి యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఆత్మకూరులో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసేందుకు చర్యలు వేగవంతమైనట్లు మంత్రి తెలిపారు. ఆత్మకూరులో ఇంజనీరింగ్ కళాశాల భవనాల ఏర్పాటుకు 15 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా ఆర్‌డిఒ ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆరు కోర్సుల్లో ఒక్కొక్క కోర్సుకు 60మంది చొప్పున మొత్తం 300మంది విద్యార్థులకు ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు మంజూరైనట్లు తెలిపారు. [illegible] కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. [illegible] తాత్కాలికంగా తరగతులు మొదలు పెట్టేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. [illegible] అన్ని అనుమతులు పూర్తయితే ఈ ఏడాది నుంచి ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ పావని, తహశీల్దార్ [illegible] అధికారులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్‌గా గున్నం సుశీల ఎన్నిక

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్‌గా [illegible] బుధవారం నిర్వహించిన ఎన్నికలో గున్నం సుశీల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. [illegible] వింజమూరు పంచాయతీలో మొత్తం 20 వార్డులు ఉండగా 18 మంది వార్డు సభ్యులు ఎన్నికకు హాజరయ్యారు. 4, 17వ వార్డుల సభ్యులు గైర్హాజరయ్యారు. [illegible] గున్నం సుశీల ఉపసర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో [illegible] పంచాయతీ అధికారులు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన వికలాంగ క్రీడాకారులు

ప్రజాశక్తి-కావలి : జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా జిల్లా క్రీడల శాఖ అధికారి [illegible] క్రీడాకారులు కలిసి, బుధవారం శాలువాతో ఘనంగా కలెక్టర్‌ను సన్మానించారు. [illegible] పారా క్రీడల సమస్యలను కలెక్టర్‌కి వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ [illegible] అండగా ఉంటామని హామీనిచ్చారు. [illegible]

వైద్యశాలలో ఎంఎల్‌ఎ తనిఖీ

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం అర్ధరాత్రి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాత్రి 12 గంటల సమయంలో తనిఖీ చేసిన ఆయన నైట్ డ్యూటీలో ఉన్న డాక్టర్ శ్వేతతో కలిసి ఆస్పత్రిలోని డయాలసిస్ సెంటర్ జనరల్ వార్డును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. [illegible] కార్యక్రమంలో [illegible] తదితరులు పాల్గొన్నారు.

రూ.40వేల నగదు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : [illegible] 4 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.10వేల చొప్పున [illegible] నగదును అందజేశారు. [illegible]

'ఉపాధి' కూలీల శాతాన్ని పెంచాలి

ప్రజాశక్తి-కోవూరు : మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రస్తుతం 612 మంది కూలీలు పనిచేస్తున్నారని, దానిని 1000కి [illegible] ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి అన్నారు. [illegible] ఈ పథకం కింద పనిచేసే కూలీలు [illegible] రూ.10వేలు [illegible]

1200ఓట్లు ఉంటే మరో పోలింగ్ స్టేషన్

ప్రజాశక్తి కోవూరు : ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం పోలింగ్ బూత్‌లో 1200 ఓట్లకు మించి ఉండరాదని, [illegible] కోవూరు మండలం [illegible] 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు కోసం నమోదు చేసుకోవాలన్నారు. [illegible]

రెండు బైక్‌లు ఢీ : ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి దుత్తలూరు : [illegible] రెండు బైకులు వేగంతో ఢీ కొన్న ఘటన బుధవారం చోటుచేసుకుంది. [illegible] గాయపడిన వారిని [illegible] నెల్లూరుకు తరలించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - ఉదయగిరి : [illegible]

బిఎల్‌ఒలకు శిక్షణ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : [illegible]

ప్రజాశక్తి-సీతారాంపురం : [illegible]

జాబ్‌మేళా నిర్వహణకు భారీ ఏర్పాట్లు

ప్రజాశక్తి మర్రిపాడు

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి ఆనం, ఉదయగిరి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్

మెట్ట ప్రాంతాలైన ఆత్మకూరు, ఉదయ గిరి నియోజకవర్గాల్లోని నిరుద్యోగ యువత బంగారు భవిష్యత్తు కోసం మెగా జాబ్ మేళాను నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలో ఉదయగిరి ఎంఎల్ ఎ కాకర్ల సురేష్‌తో కలిసి సుమారు రూ.5 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి ఆనం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపకులు చేశారు. తొలుత స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నారై కొర్రపాటి ప్రియా దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన శంకర్ నేత్రాలయ వారి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని, మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ బస్సులను మంత్రి ఆనం, ఎంఎల్‌ఎ సురేష్ ప్రారంభించారు. పది రోజులపాటు నిర్వహించనున్న ఈ వైద్య శిబిరాన్ని స్థానిక గ్రామాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని మంచి కంటి చూపును పొందాలని సూచించారు. అనంతరం మర్రిపాడు గ్రామంలో ఉదయగిరి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్‌తో కలిసి ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ కోసం రూ.95 లక్షలతో జలజీవన్ మిషన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. 8 సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మర్రిపాడులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.2.54 కోట్లతో అదనపు తరగతి గదులు, మౌలిక వసతుల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, కోల్డ్ స్టోరేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనల మేరకు యువతకు పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 1, 2 తేదీల్లో ఆత్మకూరులోని ఆంధ్ర ఇంజి నీరింగ్ కాలేజీలో మెగా జాబ్‌మేళాకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇప్పటికే సుమారు 30 జాతీయ స్థాయి కంపెనీలు జాబ్ మేళాకు హాజరయ్యేందుకు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. మరో 20 కంపెనీలు కూడా పాల్గొంటాయని మంత్రి స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వెబ్సైట్లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువత తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మంత్రి సూచించారు. జాబ్‌మేళాలో అభ్యర్థుల అర్హతల మేరకు తక్షణమే సుమారు 1400 వరకు ఉద్యోగాలను ఇచ్చేందుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ చదివిన యువత అందరూ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి పర్యటనలో ఆర్‌డిఒ పావని, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, సమగ్ర శిక్ష ఎపిసి వెంకటసుబ్బయ్య, సోమశిల ఎస్ఇ వెంకటరమణారెడ్డి, సీడాప్ అధికారి హైమావతి, తహశీల్దార్ అనిల్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మా కడుపులు కొట్టొద్దు.. పనులను కాంట్రాక్టర్లకు అప్పగించొద్దు

- విధులు బహిష్కరించిన ఆప్కాస్ ఉద్యోగులు
- కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కార్మికుల ఆందోళన

కార్పొరేషన్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : మా కడుపులు కొట్టొద్దు.. కార్మికుల పనులను కాంట్రాక్టర్లకు అప్పగించొద్దంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆప్కాస్ ఉద్యోగులు విధులు బహిష్కరించి కార్పొరేషన్ కార్యాలయ ఎదుట ఆందోళన చేపట్టారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఇంజినీరింగ్ విభాగం కార్మికులు తమ జీతాల పెంపు కోసం విధులు బహిష్కరించి సమ్మె చేస్తూ ఉన్నారు. బుధవారం నుండి మిగతా విభాగాల కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని రాష్ట్రవ్యాప్తంగా విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెబాట పట్టారు. ఈ సమ్మెలో భాగంగా బుధవారం బారాషహీద్ దర్గా గ్రౌండ్స్ నుంచి నగరపాలక సంస్థ కార్యాలయం ప్రధాన గేటు వరకు భారీ నిరసన ర్యాలీ అనంతరం ధర్నా నిర్వహించారు. ఉదయం నుండే ప్రధాన గేటు వద్ద భారీగా మోహరించిన పోలీసులు కార్మికులను లోపలికి వెళ్ళనీయకుండా గేటు వద్దే అడ్డుకున్నారు. ప్రభుత్వ మొండి వైఖరి విడనాడి తమ సమస్యలు పరిష్కరించా లని కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ ధర్నా శిబిరం వద్దకు రావడంతో యూనియన్ నాయకులు కార్మికులు సమస్యలతో కూడిన వినతి పత్రం మేయర్ కు సమర్పించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ 9వ వార్డు టెండర్ల విషయం వెంటనే పరిశీలిస్తానని వ్యక్తిగతంగా మంత్రితో మాట్లాడి సమస్య సానుకూలంగా పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తానని ప్రభుత్వానికి లేఖ రాస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర గౌరవ అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సిఐటియు రూరల్ కార్యదర్శి కే.పెంచల నరసయ్యలు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు, రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, సిఐటియు నాయకులు పి.సూర్యనారాయణ, కాయంబు శ్రీనివాసులు, సుధాకర్, కోటేశ్వరరావు, మాలకొండయ్య, డివైఎఫ్ఐ నెల్లూరు నగర కార్యదర్శి బీపీ నరసింహ, ఐద్వా నెల్లూరు నగర కార్యదర్శి కత్తి పద్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మట్టిపాటి శ్రీనివాసులు, లోకేష్, కామాక్షమ్మ, సుజాతమ్మ, వజ్రమ్మ, కొండమ్మ, సలోమి, అశోక్, రాంబాబు, షబ్బీర్, రమేష్, కొండమ్మ, చంద్రమ్మ, బాలు, ముని, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా చేపల వేట

ప్రజాశక్తి-దగదర్తి : మండల పరిధిలోని సున్నపుబట్టి చెరువులో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మైపాడు వెంకటేశ్వర్లు, మైపాడు రమణయ్య, మైపాడు పించలయ్య కలిసి రాత్రి వేళలో చాపలు పడుతున్నారని కేకేకుంట నీటిసంఘం అధ్యక్షులు నగళ్ళ సునీల్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 30వ తేదీ నాటికి చేపల పట్టుకోమని ఇచ్చిన అనుమతులు రద్దయ్యాయని తెలిపారు. అంతేగాక చెరువులో ఉన్న నీటిని తూముల ద్వారా బయటికి పంపించి వలన మూగజీవాలకు తాగునీరు లేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని మత్స్యశాఖ అధికారులు సమాచారం అందించిన వారు కూడా చేపలు వేటకు వెళ్లొద్దని చెప్పిన వారి ఆదేశాలు కూడా బేకాత చేస్తూ చేపలను పట్టుతున్నారని తెలిపారు. ఈ విషయమై ఉన్నతాధికారులు దృష్టి సారించి తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సిసిఆర్‌సి కార్డులు పొందాలి

ప్రజాశక్తి-కోవూరు : వ్యవసాయాన్ని సాగు చేసే కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు రైతు కార్డులను సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి తీసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి టి.రజని తెలిపారు. పోతిరెడ్డిపాలెం, గంగవరం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఉన్నారు.

ప్రజల అభివృద్ధే ఎంఎల్‌ఎ లక్ష్యం

ప్రజాశక్తి-కావలి : ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబం చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ లక్ష్యం దిశగా అడుగులు వేయిస్తున్నారని కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. బుధవారం కావలి ఆర్‌డిఒ కార్యాలయంలో స్వర్ణాంధ్ర -2047 కార్యక్రమంపై ఆర్‌డిఒ, ఇతర అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ సన్నీవంశీకృష్ణ, ఎంపిడిఒ శ్రీదేవి, నియోజకవర్గంలోని తహశీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు, హౌసింగ్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, ఎంపిడిఒలు, ఉద్యానవన శాఖ అధికారులు, పశు సంవర్ధక శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాలు చేపట్టాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : గంగిరెడ్డిపల్లిలోని ప్రభుత్వ లేఅవుట్‌లో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి టి.వేణుగోపాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీ గంగిరెడ్డిపల్లి నిర్మాణాలు జరుగుతున్న ఇళ్లను పరిశీలించి ఆయన మాట్లాడుతూ గుత్తేదారులు నిర్మించే ఇళ్లను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నాణ్యతగా ప్రతి ఇళ్లను నిర్మించాలని పలు సూచనలు చేశారు. ఈ నిర్మాణాలను మార్చి నెలాఖరు లోపల పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశాలు చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఇఇ ఎస్‌డి పీరాన్, ఎ.ఇ. రామకృష్ణ, ఉదయగిరి వర్క్ ఇన్‌స్పెక్టర్, హర్షవర్ధన్ రెడ్డి సీతారాంపురం వర్క్ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి-దగదర్తి : మండల కేంద్రమైన దగదర్తిలో బుధవారం రాష్ట్ర టిడిపి కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు టిడిపి ఇంటింటికి కార్యక్రమాన్ని నాయకులు కార్యకర్తల కోలాహలం మధ్య ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ నాయకులకు సమస్యల పరిష్కారంపై సూచనలు అందించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అల్లంహనుమంతరావు, ప్రధాన కార్యదర్శి వింజం కొండపనాయుడు, మండల నాయకులు గున్నం రెడ్డి, హరి కిషోర్ రెడ్డి, వడ్డే వినయ్ చౌదరి, కడియాల వెంకట సురేష్, తలమంచి మేజర్ డిసి పులి సీనయ్య, పాపన మల్లికార్జున్‌రెడ్డి, వింజం వెంకపనాయుడు, నేలపాటి సుబ్బానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్కారాలు.. స్వాగతాలు..

ప్రజాశక్తి - ఉదయగిరి : బదిలీలపై వెళ్లిన సిబ్బందికి వచ్చిన సిబ్బందికి మండల పరిధిలోని సచివాలయలో ఘనంగా సత్కారాలు, సన్మానాలు నిర్వహించారు. అందులో భాగంగా బుధవారం తిరుమలాపురం సచివాలయంలో పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన సిబ్బందికి సర్పంచ్ కొల్లిబోయిన కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిడిఒ అప్పాజీ పాల్గొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ కరీముల్లా కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, నాగూర్ భీ, శ్రీను ఇంజనీరింగ్ అసిస్టెంట్ షరీఫ్ ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది గాజుల సమద్, గాజుల ఇమ్రాన్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-కావలి

ధర్నా చేపడుతున్న కార్మికులు

మున్సిపల్ కార్మికులు, ఇంజినీరింగ్ కార్మికుల సమస్య లను పరిష్కరించాలని, అనేక దఫాలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాకపోవడంతో మున్సిపల్ కార్మికులు, ఇంజినీరింగ్ కార్మికులు బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కమిషనర్ శ్రావణ కుమార్‌కు వినతి పత్రాలు అందజేశారు. అనంతరం సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను ప్రయివేటు ఏజెన్సీలకు అప్పగించే ఆలోచన మానుకోవాలని, మున్సిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, వయస్సు పరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని, ఎక్స్‌గ్రేషియో పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను కొనసాగించాలని అంతేకాకుండా ఇంజనీరింగ్ కార్మికులకు చట్టబద్ధ మైన సెలవులు గ్రాజువల్ లీవులు జాతీయ పండుగ సెలవులు అమలు చేయాలని కోరారు. ఆప్కాస్‌లో చేర్చకుండా మిగిలిపోయిన ఇంజనీరింగ్ కార్మికులు, ఏళ్ల తరబడి పని చేస్తున్న కోవిడ్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలని జిఒ ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని మరికొన్ని డిమాండ్ల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు, ఇంజినీరింగ్ కార్మికులు రేపటినుండి సమ్మెలోకి వెళుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, జి.మధుసూదన్ రావు, యూనియన్ నాయకులు తురకా శినయ్య, బి.మహేష్, ఒంగోలు రమేష్, జలదంకి సీనయ్య, ఇంజనీరింగ్ కార్మికులు ఏపూరి ఏసుదాసు, దావులూరి శ్రీనివాసులు, శెట్టిపల్లి ప్రభాకర్, పుల్లయ్యతో పాటు మున్సిపల్, ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

మహిళలను కించపరిచిన జగన్

ప్రజాశక్తి-కావలి

మహిళా లోకాన్ని అసభ్య పదజాలంతో అవమానించిన కోవూరు వైసిపి నేత ప్రసన్నకుమార్ రెడ్డిపై రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, మహిళా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా, వైసిపి అధినేత జగన్ రెడ్డి వెనకేసుకు రావడం రాష్ట్ర మహిళా లోకాన్ని కించపరచడమేనని, ఇది చాలా దారుణమని టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు తెలిపారు. బుధవారం కావలి టిడిపి కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ఒక మహిళా శాసనసభ సభ్యురాలిపై ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలు కోర్టు సైతం తప్పు పట్టిందని గుర్తు చేశారు. పబ్లిక్‌లో మహిళలపై నీచంగా వ్యాఖ్యలు చేసిన నేతలపై వైసిపి ఏనాడూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు సరి కదా, ప్రశ్నించిన వారిపైనే అక్రమ కేసులు పెట్టించారని, అధికారం కోల్పోయిన ఇంకా మహిళల పట్ల అదే పంథా కొనసాగిస్తున్నారని తెలిపారు. వెంటనే మహిళా నేతకు, మహిళలకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరివీధి ప్రసాద్, ఖమర్ బాబు, కావలి పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

రెండో పంటకు నీరందించాం..

ప్రజాశక్తి-బిట్రగుంట

ఎస్‌విపిపిఎం ఛానల్ ద్వారా చివరి ఆయకట్టు వరకు రెండో పంటకి మీరు అందిచామని మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు పేర్కొన్నారు. బాబు షూరిటీ - మోసం గ్యారంటీ పేరుతో వైసిపి మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి టిడిపిని చేసిన విమర్శలకు ధీటుగా బుధవారం మండల టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, నాగులవరం పిఎసిఎస్ అధ్యక్షుడు చిలకపాటి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ బాబు, సీనియర్ నాయకులు ఎన్నుబత్తిన వెంకటేశ్వర్లు, కాంట్రా రఘురాం నాయుడు, కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, ఎర్రం వెంకటేశ్వర్ రెడ్డి, అన్నంగి ఆదిశేషయ్య, నాటక రాని రంగయ్య, సీనయ్య, బంక ఫిలీప్ ,హర్ష, వెంక రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

మండలంలోని పెనుబల్లి పంచాయతీ పరిధిలోని సాల్మన్‌పురం గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా నూతన పైప్‌లైన్ పనులను బుధవారం సర్పంచ్ ఓడ పెంచలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో తమ గ్రామానికి ఈ పథకం ద్వారా రూ.5.5 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మహేంద్ర, నాయకులు మనోహర్ రెడ్డి, రఘురాంరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పెంచలరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతులు రాస్తారోకో..

ప్రజాశక్తి-అనంతసాగరం : రైతులకు యూరియా ఇవ్వక పోవడంతో సిపిఎం ఆధ్వర్యంలో రోడ్డుపై

బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ సొసైటీ వారు ఆఫీస్ తాళం తీసి మళ్ళీ రైతులను చూసి మళ్లీ సొసైటీ ఆఫీసు తాళం వేసుకొని యూరియా ఇవ్వకుండా వెళ్లిపోయారన్నారు. పలుకుబడి ఉన్న రైతులకు యూరియా ఇస్తూ సామాన్య రైతులకు ఇవ్వడం లేదన్నారు. రైతులకు యూరియా ఇచ్చే వరకు రోడ్డు మీద నుంచి వెళ్లమని రైతులు భీష్మించి కూర్చున్నారు. మండల వ్యవసాయాధికారి రైతులందరికీ యూరియా ఇస్తామని సిపిఎం నాయకులకు చెప్పడంతో రైతులు రాస్తా రోకో విరమించారు. సొసైటీ వారు వచ్చి ఆఫీస్ తాళాలు తీసి రైతులకు యూరియా ఇచ్చారు.

ఎఒ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంటపాడు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అధికారిగా జిలకర రాజశేఖర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ బదిలీలో భాగంగా కొండాపురం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతపై వరికుంటపాడుకు వచ్చానన్నారు.

నమస్తే ర్యాలీ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

కావలి పురపాల సంఘంలో నమస్తే (నేషనల్ యాక్షన్ ఫర్ మెకానిజడ్ శానిటేషన్ ఏకోసిస్టం)" యాంత్రిక పారిశుధ్య వ్యవస్థ కోసం చర్యలు" కావలి పురపాలక సంఘ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీని కమిషనరు శ్రావణ్ కుమార్ ప్రారంభించారు. సదరు కార్యక్రమంలో నవజీవన్ ఆర్గనైజేషన్ కో-ఆర్డినేటర్స్ మున్సిపల్ కార్మికులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ శానిటరీ సెక్రటరీలు, పారిశుధ్య కార్మికులు ర్యాలీలో పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగికి సన్మానం

ప్రజాశక్తి- సీతారాంపురం

మండల పరిధిలోని అయ్యావారిపల్లి రైతు సేవా కేంద్రంలో పని చేస్తున్న సరస్వతి నరేంద్ర రాజు అనే ఉద్యోగిని గ్రామస్తులు ఆయన రైతులకు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ గ్రామస్తులు పలువురు నాయకులు ఘనంగా శాలువా కప్పి సత్కరించారు. ఆయన సాధారణ బదిలీల భాగంగా కొండాపురం మండలం సాయిపేటకు బదిలీ అయ్యారు. వింజమూరు మండలంలో విహెచ్‌ఎగా పనిచేస్తున్న ఓంకారం వెంకట్ భరత్ అయ్యావారిపల్లె రైతు సేవా కేంద్రంకు బదిలీ అయ్యారు. కార్యక్రమంలో పొలంగారిపల్లి సర్పంచ్ పుత్తూరు వెంకట సుబ్బయ్య, టిడిపి సీనియర్ నాయకుడు పిన్ని బోయిన రమణయ్య, ఎహెచ్‌ఎ శ్వేత పాల్గొన్నారు.

వాడీవేడిగా సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-కొడవలూరు

ఎంతో ప్రశాంతంగా ఎంపిపి గాలి జోతి ఆధ్వర్యంలో బుధవారం కొనసాగిన కొడవలూరు మండలం సర్వసభ్య సమావేశం ప్రజా ప్రతినిధులు అధికారులను ప్రశ్నించటంతో వేడిగా వాడిగా ముగిసింది. ట్రాన్స్‌కో ఏఈ రాములును గండవరం సర్పంచ్‌గా గెలిచిన సంవత్సరం నుండి తమ నివాసాలకు కరెంట్ లైన్ ఏర్పాటు కోసం అడుగుతుంటే పట్టించుకోవటం లేదని ప్రతి సర్వసభ్య సమావేశంలో అడుగుతున్నామని తన సర్పంచి పదవీకాలం ముగిస్తున్నా కానీ ఏఈ స్పందించడం లేదని సమావేశంలో ఆమె నిలదీశారు. ఎంపిడిఒ వెంకట సుబ్బారావు స్పందించి ఏఈ రాములుతో మాట్లాడటం జరిగింది. దాంతో ఏఈ నెల రోజులు గడువు లోపు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మిక్కిలింపేట పాతబంగళ్లు, కొత్త వంగళ్లు సర్పంచ్లు పంచాయతీలకు ఆర్‌టిసి బస్సులు నడపాలని సమావేశంలో ఆర్‌టిసి అధికారులను ప్రశ్నించారు. పిఆర్‌ఎఇ శ్రీనివాసులు చేసిన వర్కులకు బిల్లులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఆయన డిపార్ట్మెంట్ నిధులు లేవని చెప్పడం జరిగింది. వృద్ధులకు వికలాంగులకు డీలర్లు ఇల్లు వద్దకు వెళ్లి రేషన్ సరుకులు ఇవ్వడం లేదని తహశీల్దారును ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంఇఒ వసంత కుమారి, అగ్రికల్చర్ ఆఫీసర్ విజయలక్ష్మి, హౌసింగ్ ఎఇ ముక్తార్ భాషా, ఇఒపిఆర్‌డి ఎస్.మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సర్పంచ్ దృష్టి

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని పెమ్మారెడ్డిపాలెం సర్పంచి వల్లపురం నవీన్ గ్రామ ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి సమస్యల పరిష్కారాన్నీ బుధవారం చేపట్టారు. ఆయన ఆ గ్రామం పంచాయతీలోని సైడ్ కాలువలు పరిశీలించి పూడిక తీయించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి రిపేర్లకు గురైన మోటర్లను పైపులైను బాగు చేయించారు. ప్రతిరోజు చెత్తను రోడ్డు పై లేకుండా చెత్త కుండీల్లో చేయాలని ఆయన ప్రజలను కోరారు. ప్రతిరోజు పారిశుధ్య పనులను మెరుగుపరచడంతో ప్రజలు వ్యాధులు బారి నుండి తప్పించుకోవచ్చన్నారు.

నెల్లూరు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 474 / 2020

చక్కా లక్ష్మీనారాయణ - వాది

Vs

మారదుగు సునీల్ - ప్రతివాది

నోటీసు

టు,
మారదుగు సునీల్, తండ్రి **కృష్ణమూర్తి,**
డోర్ నెం.10-1-212, సంతపేట, నెల్లూరు జిల్లా.

పై నంబరున వాది తన బాకీ రాబట్టుకొను నిమిత్తం ప్రతివాది అయిన మీకు నోటీసు జారీ చేయు నిమిత్తం తే31-07-2025ది నాడు వాయిదా వేసియున్నారు. కావున మీరు సదరు తేదీనాడు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలసినది. లేనిచో కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 31-07-2025

ఇట్లు:
కె.రఘునాథరెడ్డి, అడ్వకేట్,
4th మెయిన్, రామమూర్తి నగర్,
నెల్లూరు-524003, సెల్: **99636 52426**

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో : నెల్లూరు

E.P.No. 183 / 2024

O.S.No. 131 / 2017

నెల్లూరు రఘురామిరెడ్డి - డిక్రీ హోల్డరు

Vs

1. వెలికంటి వెంకటరత్నం
మరియు నలుగురు - జడ్జిమెంటు డెట్టర్సు

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా పై డిక్రీ హోల్డరు ఇ.పి. బాకీ రాబట్టుకొనుటకు దాఖలు చేసిన పై ఇ.పి.లో ఈక్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పై కోర్టు వారి సమక్షములో **తే19-08-2025 దిన ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

ఆస్తి షెడ్యూలు

ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు మండలం, నెల్లూరు బిట్-1 గ్రామం, ప్రస్తుతం: నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, నెల్లూరు సిటీ.

అయిటం నెం.1. సర్వే నెం.2071-3, ప్లాటు నెం.10, 33 1/4 అంకణములు లేక 225.753 చదరము మీటర్లు ఖాళీ స్థలం. **హద్దులు: తూర్పు:** చిన్ని వీరయ్య వగైరాల స్థలం, **దక్షిణం :** ప్లాటు నెం.11, **పడమర:** లే అవుట్ రోడ్డు, **ఉత్తరం:** ప్లాటు నెం.9.

అయిటం నెం.2. సర్వే నెం.2071-3, ప్లాటు నెం.7, 33 1/4 అంకణములు లేక 225.753 చదరము మీటర్లు ఖాళీ స్థలం. **హద్దులు: తూర్పు:** చిన్ని వీరయ్య వగైరాల స్థలం, **దక్షిణం :** ప్లాటు నెం.8, **పడమర:** లే అవుట్ రోడ్డు, **ఉత్తరం:** ప్లాటు నెం.6.

రెండు అయిటములు మార్కెట్ విలువ : రూ.25,92,000/-
డిక్రీ హోల్డర్ విలువ : రూ.30,00,000/-
అమీనా విలువ : రూ.36,00,000/-

F.H. 26-8-2025

కె. అనంత సత్యనారాయణ
ఎస్‌పి.ఎస్.విజయసారధి
డిక్రీ హోల్డర్ తరపు న్యాయవాదులు, నెల్లూరు.
సెల్: **9885592837**

CHANGE OF NAME

I, BASETTI RAVI KUMAR (OLD NAME), Resident of D.No.23-710-1, Sagilavari Street, Fathekhanpet, Donka Badi Elementary School, Nellore-524003, SPSR Nellore District, A.P hereby declare that I have changed my name as

BASETTY RAVI KUMAR
(New Name)
S/o Late B.Subbulu
Henceforth, I will be known as
BASETTY RAVI KUMAR

CHANGE OF NAME

I, FARUKI ABDULMUZKAR (Old Name) (mentioned in my Passport No.E8381491) Residing at 20/8/189, Ameen Nagar, VTC: Nellore, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as

FARUKI ABDUL
(New Name)
S/o.**FARUKI JEELANI**
I further declare that both names are one and the same person.

In The Court of The I[st] Addl. Senior Civil Judge : Nellore

E.P.No. 44 / 2023

O.S.No. 610 / 2009

Canara Bank, Rep.by its **Chief Manager,** Nellore Main, Jonnalagaddavari Street, Trunk Road, Nellore-524001. - D.H.R

Vs

1. Vangimalla Surya Prasad
and another - JDRs

Notice

JDR-1. Vengimalla Surya Prasad,
S/o **Naganna,** residing at D.No.4-493-6, N.D.R. Colony, Usmansahebpet, Nellore.
JDR-2. P. Venkata Poli Reddy,
S/o **Atchi Reddy,** R/o D.No.4-692, Usmansahebpet, Nellore City.

పై నెంబరు కేసులో డిక్రీ హోల్డర్ మీ మీద పై వారి కోర్టులో డిక్రీ పొందిన O.S.No. 610 / 2009 కేసులో డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు పై ఇ.పి.దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి.లో మీ ఇరువురి అరెస్టు కొరకు సెక్షన్-37 రూల్ (1) సి.పి.సి. ప్రకారం మీకు నోటీసు నిమిత్తం **తే5-8-2025 దిన** వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కె. అనంత సత్యనారాయణ
డిక్రీ హోల్డర్ తరపు న్యాయవాది, నెల్లూరు.
సెల్: **9885592837**

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 615 / 2019

పోతుల లహరి, భర్త **పోతుల రవిచంద్రారెడ్డి,** వయస్సు 34 సం॥లు, హిందూ, గృహిణి, డోర్ నెం.5/554, అప్‌స్టెయిర్స్, చౌడమ్మ గుడి ఎదురుగా, విజయనగరం వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా. - వాది

వర్సెస్

నారె హరిష్ కుమార్ రెడ్డి, తండ్రి **నారె సుధాకర్ రెడ్డి,** హిందూ, వ్యాపారం, సాకిన్ బాలాజీ నగర్, నెల్లూరు సిటీ, ప్రస్తుతం సాకిన్ డి.నెం.16-10-18, టి.డి.పి. పార్టీ ఆఫీసు ఎదురుగా, శ్రీహరి రెడ్డి నగర్, మినీ బైపాస్ రోడ్డు, నెల్లూరు సిటీ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. - ప్రతివాది

పై నంబరు దావాను వాది దావా మొత్తం రూ.7,51,333/-లు (అక్షరాల ఏడు లక్షల యాభై ఒక్క వేల మూడు వందల ముప్పై మూడు రూపాయలు) రాబట్టుకొనుటకు గాను ప్రతివాది అయిన నీ పైన దాఖలు చేసియున్నాడు. అట్టి దావా 21-07-2025 వ తేదిన వాయిదా ఉంటున్నది. పై దావాలో నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల 21-07-2025వ తేదిన ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు యందు హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనంతట నీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 21-07-2025

ఎల్.గంగిరెడ్డి, బి.కాం., బి.ఎల్.,
అడ్వకేట్, ప్రొద్దుటూరు.